# పదవ తరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం
## సాంఘిక శాస్త్రం పేపరు – I & II
## మాదిరి ప్రశ్నాపత్రం (తెలుగు మాధ్యమం)

**సమయం: 3:55 Hrs** **గరిష్ట మార్కులు : 100**

**నిబంధనలు:**

i) సమాధానాలు రాయడానికి 3.00 గంటలు. అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15 నిముషాలు సమయం కేటాయించబడింది.
ii) ప్రశ్నాపత్రంలో నాలుగు సెక్షన్ లు ఉన్నాయి.
iii) సెక్షన్ IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

### సెక్షన్ – I

**Note:** i) ఈ సెక్షన్ నందు ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువ సార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణింప అడుతుంది.
ii) అన్ని ప్రశ్నలకూ సమాధానం వ్రాయండి.
iii) ప్రతి ప్రశ్నకూ 1 మార్కు. 12×1= 12

1. భారతదేశంలో అత్యధిక వర్షపాతం ఈ ఋతుపవన కాలంలో సంభవిస్తుంది.
2. భారతదేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించి క్రింది వాక్యములలో సరైనవాటిని జవాబు పత్రములో వ్రాయుము.
   1. వ్యవసాయ ఉత్పత్తిపై ప్రకృతి అత్యధికంగా ప్రభావితం చేస్తుంది.
   2. వ్యవసాయ రంగం అతి తక్కువ మందికి ఉపాధిని కల్పిస్తుంది.
   3. వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఉంది.
3. క్రింది వానిలో సరైన జతను గుర్తించుము.
   తూర్పు దిక్కు - గాంధీనగర్,
   ఉత్తర దిక్కు – కన్యాకుమారి
   దక్షిణ దిక్కు – లేహ్
   పశ్చిమ దిక్కు – ముంబాయి
4. భారతదేశంలో విమానాశ్రయ నగరానికి ఒక ఉదాహరణ ఇమ్ము.
5. దిగువ ఇవ్వబడిన భారతదేశ అవుట్ లైన్ పటములో గుర్తించబడిన నది పేరును జవాబు పత్రములో వ్రాయుము.



6. క్రింది ఇవ్వబడిన పట్టికను పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |

ప్రశ్న: పాకిస్తాన్ కంటే మానవాభివృద్ధి సూచికలో భారతదేశం మెరుగైన స్థానంలో ఉండటానికి కారణమేమి?

7. మొదటి జతలో అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి రెండవ జతను పూరించుము.
   1914-1918 : మొదటి ప్రపంచ యుద్ధం : : ______ : రెండవ ప్రపంచ యుద్ధం.

8. ప్రశ్నార్థకం ఉన్న ప్రదేశమునందు పూరించవలసిన సమాధానమును మీ జవాబు పత్రంలో వ్రాయుము. ?

| | |
|---|---|
| హీత్రూ అంతర్జాతీయ విమానాశ్రయం | లండన్ |
| సువర్ణభూమి అంతర్జాతీయ విమానాశ్రయం | బ్యాంకాక్ |
| రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం | ? |

9. యాల్టా సమావేశంలో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడెవరు?

10. క్రింద ఇవ్వబడిన పట్టికలో బాక్సు'బి' లో వ్యాఖ్యానంతో సంబంధం ఉన్న బాక్సు 'ఎ' లోని నాయకుని పేరును జవాబు పత్రంలో వ్రాయండి.

| బాక్సు ఎ | బాక్సు బి |
|---|---|
| ముస్సోలినీ | "ఒక జాతిని కాపాడటంలో అన్నింటికన్నా స్థిరమైన అంశం మహిళయే" |
| మహాత్మా గాంధీ | |
| హిట్లర్ | |

11. "గత రాజకీయ, సామాజిక నిర్మాణాన్ని తిరస్కరించి ముందుకు కదులుతూ తనకు తాను కొత్త వస్త్రాలను రూపొందించుకుంటున్న దేశానికి" రాజ్యాంగ సభ ప్రాతినిధ్యం వహిస్తున్నది అన్నవారెవరు?

12. క్రింది చిహ్నం ఏ అంతర్జాతీయ సంస్థకు చెందినది?



## సెక్షన్ – II

**Note:** i) అన్ని ప్రశ్నలకూ సమాధానాలు వ్రాయంది.

ii) ప్రతి ప్రశ్నకూ 2 మార్కులు **8X2=16**

13. క్రింది సమాచారాన్ని బార్ గ్రాఫ్ నందు చూపుము.

| దేశం | తలసరి ఆదాయం |
|---|---|
| శ్రీలంక | 5170 |
| నేపాల్ | 1137 |
| పాకిస్థాన్ | 2566 |
| భారతదేశం | 3285 |

14. ద్వీపకల్ప పీఠభూమి యొక్క రెండు నిర్మితీయ లక్షణాలను వ్రాయుము?

15. క్రింది పటాన్ని పరిశీలించి గంగానదికి గల ఏవైనా రెండు ఉపనదులను వ్రాయుము.




16. హిమాచల ప్రదేశ్ లో పాఠశాల విప్లవం గురించి మనం చదువుకున్నాము. ఆంధ్ర ప్రదేశ్ లో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వ్రాయుము.

17. సుభాష్ చంద్ర బోస్ గురించి వ్రాయుము.

18. తమ దేశం పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇతర దేశాలతో యుద్ధానికి దారితీస్తుందా? నీ అభిప్రాయాన్ని వ్రాయుము.

19. "బ్రిటన్ రాజు, అమెరికా అధ్యక్ష పదవుల మధ్య వ్యత్యాసాన్ని పేర్కొనుము.

20. కరోనా వ్యాధి ప్రభలినప్పుడు వలస కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను వివరించుము.


## సెక్షన్ – III

**Note:** i) అన్ని ప్రశ్నలకూ సమాధానములు ఇవ్వండి.

ii) ప్రతి ప్రశ్నకూ నాలుగు మార్కులు. **8X4=32**

21. భారత వ్యవసాయాన్ని హిమాలయాలు ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయి?

22. క్రింది గ్రాపుని పరిశీలించి నీ పరిశీలనను వ్రాయుము.




23. ప్రపంచీకరణ దేశాభివృద్ధికి తోడ్పడిందా లేక దేశాభివృద్ధిని కుంటుపరిచిందా? నీ అభిప్రాయాన్ని వ్రాయుము.


24. ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్నభోజన పథకంలో ఇటీవల తెచ్చిన మార్పులు ఏవి?.

**25. తీవ్ర ఆర్థిక మాంధ్య ప్రభావాలను వివరించుము?**

**26. మీరా పైబీ ఉద్యమంలో  మహిళలు నిర్వహించిన గొప్ప పాత్రను వివరింపుము.**

**27. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.**

**పటం 1 : 1942లో జపాను నియంత్రణలో ఉన్న ప్రాంతం**




**ఎ) పై పటం గుర్తింపబడిన భాగం ఏదేశ నియంత్రణలో ఉంది?**

**బి) భారతదేశం ఆ కాలంలో ఎవరి పాలన లో ఉంది?**

**28. ప్రపంచ యుద్ధాలు ఏ విధంగా వినాశన హేతువులు?  వివరించుము.**

## సెక్షన్ – IV

**Note: i) అన్ని ప్రశ్నలకూ సమాధానములు వ్రాయండి.** **5X8=40**

**ii) ప్రతి ప్రశ్నకూ 8 మార్కులు.**

**29. వ్యవస్థీకృత అవ్యవస్థీకృత రంగాల మధ్య వ్యత్యాసమేమి.**

**(లేదా)**

**ద్వీపకల్ప పీఠభూమికి, గంగా సింధు మైదానానికీ గల వ్యత్యాసమేమి?**

**30. "భారతదేశంలో చిన్న రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు." వ్యాఖ్యానించుము..**

**(లేదా)**


**"ప్రస్తుతం మనం భూగర్భ నిల్వలౌ తగ్గుతున్న పరిణామాలను ఎదుర్కొంటున్నాం. భవిష్యత్తు తరాలకు భూగర్భ జలాలు అందుబాటులో ఉంటాయో లేదో కూడా మనం పట్టించుకోవడం లేదు." వ్యాఖ్యానించుము.**

**31. అధ్యక్ష తరహా ప్రభుత్వ విధానానికి, పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానానికి భేధాలను వ్రాయుము.**

**(లేదా)**

**వర్సయిల్స్ సంధి సూత్రాలలోనే రెండవ ప్రపంచ యుద్ధానికి బీజాలు పడ్డాయి." వివరించుము**

**32. దిగువ గ్రాపును పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**




*రేఖాచిత్రం 1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

**ఎ. రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఎవరికి ఉంటుంది?**

**బి. పై పట్టిక ప్రకారం మొత్తం ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగాయి?**

**సి. రాజ్యాంగ ప్రవేశికలో తరువాత చేర్చ బడ్డ రెండు పదాలేవి?**

**డి. రాజ్యాంగ దినోత్సవాన్ని నవంబరు 26 న మనం ఎందుకు జరుపుకుంటాము?**

**(లేదా)**

**క్రింది కాల పట్టిక ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, జూలై 28 | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం | 1939 |
| రష్యాపై జర్మన్ దండెత్తటం | 1941 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండవప్రపంచయుద్ధంముగింపు,ఆగస్టు | 1945 |

**ఎ. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమి?**

**బి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన శాంతి సంస్థ ఏది?**

**సి. రెండవ ప్రపంచ యుద్ధ కాలమేమి?**

**డి. బోల్షివిక్ విప్లవం జరిగిన దేశమేది?**

33. ఎ మరియూ బి గ్రూపులో ఇవ్వబడిన అంశాలను తప్పనిసరిగా గుర్తించాలి.

ఎ) మీకు ఇవ్వబడిన భారతదేశ అవుట్ లైన్ పటమునందు క్రింది పేర్కొన్న వాటిని గుర్తించండి.

1. హిమాలయాలు 2. కన్యాకుమారి 3. తూర్పు కనుమలు 4. మలబారు తీరం

లేదా

5. ఎవరెస్ట్ శిఖరం 6. చెన్నై 7. కృష్ణా నది 8. చోటానాగపూర్ పీఠభూమి

బి) మీకు ఇవ్వబడిన ప్రపంచ అవుట్ లైన్ పటంలో క్రింది ప్రదేశాలను గుర్తించుము.

1. ఇంగ్లాండ్ 2. ఇటలీ 3. ద హేగ్ 4. అట్లాంటిక్ మహా సముద్రం

లేదా

1. జర్మనీ 2. ఆస్ట్రియా 3. నల్ల సముద్రం 4. జపాన్

Prepared by: KSV KRISHNA REDDY, GAZETTED HEADMASTER, ZPP HIGH SCHOOL, ETHAKOTA, RAVULAPALEM MANDAL, EAST GODAVARI. 9492146689

kris689@gmail.com www.bestsocialteacher.com